కర్నూలు । నంద్యాల
వార్త
10 ఏప్రిల్ 2026 శుక్రవారం పేజీలు 4

## ఆర్యవైశ్యులు అందరూ కలిసికట్టుగా ఉండాలి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు సిటీ ఏప్రిల్ 09 ప్రభాతవార్త :** ప్రపంచంలో ఉన్న ఆర్యవైశ్యులందరూ ప్రాంతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని మాజీ రాజ్యసభ సభ్యులు బిజెపి వెంకటేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అమరవాది లక్ష్మీనారాయణ ఈరోజు టీజీ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అమరవాది లక్ష్మీనారాయణ, ఇల్లూరు లక్ష్మయ్య లను టీజీ వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలు వేరైనప్పటికీ ఆర్యవైశ్యులంతా ఒకటేనని అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి 45 మంది ఆర్యవైశ్య ఎంపీలను ఏకతాటిపై తెచ్చి ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్టు తెలిపారు. ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే సమస్యల పరిష్కారానికి సులువైన మార్గాలు లభిస్తాయిని టీజీ వెంకటేష్ తెలిపారు. ఆర్యవైశ్యులకు ఎటువంటి సమస్యలు వచ్చినా తాను ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని టీజీ తెలిపారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ నూతనంగా నిర్మించ తలపెట్టిన భవన సముదాయలకు తన వంతుగా సహకారం అందిస్తానని టీజీ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఇరుకుల రామకృష్ణ, శంషాబాద్ గణేష్, శ్రీనివాస్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా.. డ్రైనేజీ..!

- మురుగు నీరు నిలిచి ఇళ్లలోకి వస్తున్న వైనం..



**కోసిగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** కోసిగి మేజరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డులో పారిశుధ్యం ఎంత అధ్వానంగా ఉందోస్పష్టం అవుతోంది..డ్రైనేజీ కాలువ చెత్తాచెదారంతో నిండిపోయి మురుగు నీరు నిలిచిపోయి ఉండటంతో స్థానికుల ఆరోగ్యానికి పెనుముప్పుగా మారిందని చెప్పవచ్చు.. పారిశుద్ధ్య పరిస్థితి అంత్యంత దయనీయంగా మారింది.. ప్రాంతంలో డ్రైనేజీకాలువలో పూడిక తీయక పోవడంతో మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచి పోయి దుర్వాసన వెదజల్లుతోంది.. ముఖ్యంగాఈ కాలువలో నీరు ఇళ్లలోకి వస్తుండడంతో నడెం పాళ్యం ప్రజలు భయాందోళన చెందుతున్నారు..ఈ కాలువలో ప్లాస్టిక్వ్యర్థాలు గుట్టలు, డ్రైనేజీ వద్ద ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ఇతర గృహ వ్యర్థాలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయింది.. కాలువల్లో నీరు నిల్వ ఉండటం తో దోమలు స్వైర విహారం చేస్తునన్నాయి.. ఇప్పటికే గతంలో ఈ ప్రాంతంలో డయేరియా వంటి కేసులు నమోదైన దాఖలాలు ఉండటంతో స్థానికలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తునా న్రు..ఈ కాలువను శుభ్రం చేయక పోతే ఇప్పటికే ఇళ్లలోకి వచ్చిన మురుగు నీరుతో కాపురం చేయాల్సి ఉంటుందని స్థానికులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు..కావున గ్రామ ప్రత్యేక అధికారి ఈ పరిస్థితిని గమనించి వెంటనే కాలువలో పేరుకుపోయినపూడికను తొలగించే చర్యలు చేపట్టి తమకు మురుగు, దుర్వాసన నుండి విముక్తి కలిగించాలని కోరుతున్నారు..



# చిట్టచివరి ఆయకట్టు వరకు.. నీరు అందించడమే లక్ష్యం..!

- కాస్కేడ్ విధానంతో ట్యాంకుల నింపుదలపై కలెక్టర్ ఫోకస్
- డోన్ నియోజకవర్గంలో నీటి సామర్థ్య పెంపుకు కార్యాచర
- జలధార ప్రోగ్రామ్‌తో నీటి వనరుల బలోపేతం జిల్లా కలెక్టర్

**జిల్లాలో కాస్కేడ్ విధానం ద్వారా ట్యాంకులను సమర్థవంతంగా నింపేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జలధార్ల కార్యక్రమంపై భూగర్భ జలశాఖ, జలవనరుల శాఖ, డ్వామా మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

**నంద్యాల, ఏప్రిల్ 09 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ నోడల్ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి జలధార్థ కార్యక్రమానికి సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. జిల్లాలో గుర్తించిన 23 కాస్కేడ్ వ్యవస్థల ద్వారా 86 ట్యాంకులను నింపేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా డోన్ నియోజకవర్గంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, చిట్టచివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో జిల్లాకు సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ సరిహద్దులు, వాగులు, ట్యాంకులు, భూభాగ వినియోగ వివరాలతో కూడిన జియోస్పేషియల్ మరియు మ్యాప్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. అలాగే జిల్లాలోని 23 కాస్కేడ్ ట్యాంకులను టోపోషీట్ల ఆధారంగా ఒకే మ్యాప్‌లో సమగ్రంగా పేర్కొన్నారు. జిల్లాలోని 11 మండలాల్లో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లోని త్రాగునీటి సమస్యల పరిష్కారం, బనగానపల్లి పశ్చిమ ప్రాంతంలో కొత్త కాస్కేడ్ ప్రతిపాదన, కొలిమిగుండ్ల, సంబంధిత ప్రాంతాల్లోని నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా భూగర్భ జలశాఖ అధికారి రఘురాం, జలవనరుల శాఖ అధికారి శివశంకర్, డ్వామా పీడీ సూర్య నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత రాధాకృష్ణపై.. ఫిర్యాదు

: మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే సహించం
: మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ



**ఆదోని క్రైమ్ ఏప్రిల్ 09 ప్రభాతవార్త :** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత రాధాకృష్ణ చేసిన మహిళలపై అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదోనిలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, ఆదోని నియోజకవర్గ ఇన్చార్జి వై సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు సమాజానికి తప్పు సందేశం ఇస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని అంశంపై స్పందిస్తూ అమరావతి పేరుతో కొందరు రాజకీయ నాయకులు స్వప్రయోజనాల కోసం ముందుగానే భూములు కొనుగోలు చేసి లాభాలు పొందేలా ప్రణాళికలు రూపొందించారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసే విధంగా రాజధాని నిర్మాణం కంటే ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాలను వినియోగించుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ బుట్టా రేణుక పాల్గొన్నారు. వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఆదోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు అందజేశారు.

## పది నెలల చిన్నారికి పునర్జన్మ.. ప్రసాదించిన యశోద హాస్పిటల్



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** అరుదైన ఎముక మజ్జ వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 10 నెలల చిన్నారికి యశోద హాస్పిటల్స్ వైద్యులు అత్యాధునిక చికిత్సతో కొత్త జీవితాన్ని ప్రసాదించారు. కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన ముళ్ళ బాషా, రేష్మ దంపతుల కుమారుడు పుట్టుకతోనే "అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపేనియా" అనే అరుదైన ఎముక మజ్జ రుగ్మతతో బాధపడుతున్నాడు. రక్తంలో ప్లేట్లెట్స్ సంఖ్య విపరీతంగా తగ్గిపోయి, అంతర్గత రక్తస్రావం జరిగే ప్రమాదం ఉన్న ఈ స్థితిలో చిన్నారిని 2025 డిసెంబర్ 26న హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్‌కు తరలించారు. హాస్పిటల్ సీనియర్ హెమటోఆంకాలజిస్ట్ డాక్టర్ అశోక్ కుమార్ పిళ్ళై పర్యవేక్షణలో చిన్నారికి పరీక్షలు నిర్వహించగా, ఎముక మజ్జ వైఫల్యం చెందినట్లు నిర్ధారణ అయింది. దీనికి ఏకైక పరిష్కారం "హాప్లో ఐడెంటికల్ స్టెమ్ సెల్ మార్పిడి" అని వైద్యులు గుర్తించారు. సరైన దాత లభించని తరుణంలో, చిన్నారి తండ్రినే దాతగా ఎంచుకుని, ఆయన నుండి సేకరించిన స్టెమ్ సెల్స్‌ను 2026 జనవరి 8న విజయవంతంగా మార్పిడి చేశారు. చికిత్స అనంతరం నిపుణులైన వైద్య బృందం 24 గంటల పర్యవేక్షణలో ఉంచడంతో చిన్నారి వేగంగా కోలుకున్నాడు. ప్రస్తుతం ప్లేట్లెట్స్ కౌంట్ సాధారణ స్థితికి చేరుకుందని, చిన్నారి ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసి, తమ బిడ్డను కాపాడిన వైద్యులకు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అరుదైన వైద్య విజయం తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది.

## ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేయడమే లక్ష్యం

: ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్‌రెడ్డి



**డోన్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** డోన్ నియోజకవర్గం ప్రతి ఇంటికి కోలై కనెక్షన్ అందించడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని కొత్త బురుజు గ్రామంలో 30 లక్షల రూపాయలతో డి ఎం ఎఫ్ నిధుల కింద ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేయడం కొరకు పైపులైను కు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆదేశాల మేరకు గ్రామంలో ఏ చిన్న సమస్య రాకుండా చూడాలని చెప్పడం జరిగిందని అందులో భాగంగానే గ్రామంలో కలెక్టర్ గారు ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించి గ్రామంలో సమస్యలన్నీ తెలుసుకొని వాటిని కూడా పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ ప్రజలకు ఏమైతే హామీ ఇచ్చారో వాటిని అన్నిటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు అనంతరం కలెక్టర్ రాజకుమారి ధనియా మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతి ఒక్కటి పరిష్కరిస్తామని గ్రామంలో మరుగుదొడ్లు లేని వారికి గుర్తించి ఒక్కొక్కరికి 17 వేల రూపాయలు చొప్పున అందజేయడం జరిగింది 17 వేల రూపాయలతో ఇంటిముందర మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలని మహిళలకు సూచించారు అదేవిధంగా ఇంటింటి కొళాయి వచ్చిన తర్వాత ప్రతి ఇంటి వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు నీటిని కూడా వృధా చేయకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి వాల్మీకి సంఘం డైరెక్టర్ రామకృష్ణ సింగల్ విండో ప్రెసిడెంట్ చనుగొండ్ల శ్రీరాములు ఆర్డిఓ నరసింహులు ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి పంచాయతీ రాజ్ డిఇ గంగాధర్ పంచాయతీ రాజ్ ఏఈ నారాయణ ఆర్డబ్ల్యూఎస్ డి ఈ రమేష్ కుమార్ రెడ్డి డోను తాసిల్దార్ రవికుమార్ కాంట్రాక్టర్ సీమ సుధాకర్ రెడ్డి ఓబులాపురం శేషురెడ్డి సీఐ రాకేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా.. పోరాటాలు చేద్దాం




: సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

**పత్తికొండ,ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేపడుదామని సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పిలుపు నిచ్చారు. గురువారం పత్తికొండలో కామ్రేడ్ చదవుల రామయ్య శతజయంతి ఉత్సవాలు సిపిఐ మండల కార్యదర్శి యు.కారుమంచి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా చదవుల రామయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేవానికి ప్రమాదకరంగా ఉన్నాయని, మోడీ 12 ఏళ్ళ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్, ఇజ్రాయిల్ అమెరికా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా చమురు, వాణిజ్య, ఆహార ధరలు విపరీతంగా పెరిగి పోయి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిచ్చోడిలా పూటకో మాట మాట్లాడు తున్నారని విమర్శించారు. భూస్వాముల నుండి వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘనత చదువుల రామయ్యకే దక్కిందన్నారు. సిపిఐ శ్రేణులు కామ్రెడ్ చదువుల రామయ్య స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, పి.రామ చంద్రయ్య, ఆవుల శేఖర్, బి.గిడ్డయ్య, ఉమ్మడి జిల్లాల నుండి సిపిఐ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా.. జలధార, జలహారతి అమలు

- 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం..
- జలధార నీటి భద్రతకు..చెరువుల అభివృద్ధి కీలకం..
- చెక్‌డ్యాంలను, చెరువులను పరిశీలించిన కలెక్టర్ సిరి..



**కోసిగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జలధార, జలహారతి కార్యక్రమాన్ని సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.సిరి ఆదేశించారు..గురువారం జలధార-నీటి భద్రత కార్యక్రమంలో భాగంగా కోసిగి మండలం లోని డి.బెళగల్ గ్రామంలో చెక్‌డ్యామ్‌లను, నాగమ్మ చెరువును జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్‌తో కలసి కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ సిరి మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టును కాపాడుతూ భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానన్ని సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రతి చెరువు, కాలువ, వాగులను అనుసంధానం చేసి వర్షపు నీటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు..నీటి పారుదల శాఖతో సమన్వయం చేసుకుని బేసిన్ స్థాయిలో శాస్త్రీయ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల స్థాయి పెరిగి సాగుభూమి విస్తీర్ణం పెరగడమే కాకుండా రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు.. పశుసంవర్ధక రంగం, పాల ఉత్పత్తి విస్తరించ డంతో పాటు విద్యుత్ వినియోగం తగ్గి ప్రభుత్వంపై వ్యయ భారం తగ్గుతుందన్నారు.. జలదార-జలహారతి కార్యక్రమాన్ని సమర్థవంతం గా అమలు చేసేందుకు వంద రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామనా న్రు.. ఈ కార్యక్రమ అమలుకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేస్తున న్టు తెలిపారు..అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని, దీని ద్వారా నీటి వనరుల సంరక్షణతో పాటు స్థిరమైన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ సిరి తెలిపారు.. జిల్లాలో 246 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయని, ఇందులో వర్షాలపైనే ఆధారపడకుండా వాగులువంకలు క్లియర్ చేసి చిన్నచిన్న కుంటలను కూడా నింపగలిగితే జిల్లాలో సాగు కోసం ఆధారపడిన బోరు బావులన్నీ తిరిగిపనిచేసే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు..ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇరిగేషన్ఎస్ఈ బాలచంద్రారెడ్డి, డ్వామా పిడి నరసింహారెడ్డి, ఆదోని ఇంచార్జీ సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, కోసిగి తహశీల్దార్ వేణు గోపాల్ శర్మ, టిబిపి చైర్మన్ టిప్పు సుల్తాన్, నాయకులు రామిరెడ్డి, ముత్తారెడ్డి, ఇరిగేషన్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## వార్త కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం..!

: బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తాం..!
: విచారణ చేపట్టిన అసిస్టెంట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్

**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 09 ప్రభాతవార్త :** జిల్లాలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని, నిరంతర నిఘా పెట్టామని అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణ రెడ్డి హెచ్చరించారు. గురువారం అవినీతిలో (ఎక్సైజ్) స్పెషల్ అనే కథనానికి జిల్లా యంత్రాంగం స్పందించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో, పలు నియోజకవర్గంలో బెల్టు షాపులపై ఇప్పటి వరకు కేసులు నమోదు చేసి ముద్దాయి లను అరెస్టు చేసినట్లు తెలిపారు. బెల్టు షాపుల నిర్వాహకులను పిలిచి వారికి గట్టిగా వార్నింగ్ ఇస్తున్నా మన్నారు. అంతేకాకుండా బెల్టుషాపులు నిర్వహించటం వల్ల అనవసరమైన ఇబ్బందులు పడతారని, ప్రభుత్వం బెల్టు షాపుల నిర్వహణ పై చాలా సీరియస్ గా ఉందని వారికి హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే పిడి యాక్టు పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరికలు సైతం జారీ చేశారు. ఇంతకాలం బెల్టు షాపులను నిర్వహించిన యజమానులు ఇప్పుడు ప్రత్యామ్నాయంగా వేరే ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని సూచించడం జరిగింది. జిల్లా పరిధిలో ఉన్న మద్యం షాపుల్లో కచ్చితంగా ఎమ్మార్పీకే మద్యం అమ్మేలా చర్యలు తీసుకుంటున్నామని,



రాత్రి 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అమ్మకాలు జరగకుండా నిరంతరం సిబ్బంది నిఘా పెట్టినట్లు తెలిపారు. గ్రామా లను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు. సారా తయారీతో జీవనం సాగిస్తున్న పలువు రికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తున్నా మన్నారు. స్త్రీ నిధి పథకాల్లో వడ్డీలేని రుణాలు అందించి స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని రామకృష్ణ రెడ్డి వివరించారు. జిల్లాలో, పలు పట్టణాల్లో, గ్రామాల్లో ఎక్కడైనా బెల్ట్ షాపులు, సారా విషయాలపై 14405 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# నాయీ బ్రాహ్మణులు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సద్వినియోగం చేసుకోవాలి..



**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా సెలూన్ షాపులకు ఇంతకుముందు ఉన్న 150 యూనిట్ల ఉచిత విద్యుత్తు 200 యూనిట్లకు పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గురువారం, ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, ఉమ్మడి కర్నూలు జిల్లా నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్‌తో కలిసి ఆదోని నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆదోని పట్టణంలోని పలు సెలూన్ షాపులను సందర్శించి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతికి చేరిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ ప్రజల సంక్షేమాన్ని ముఖ్యంగా తీసుకుంటోందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీలను కూటమి ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తోందని ఆయన అన్నారు. 2026-27 బడ్జెట్‌లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించడాన్ని ఆయన స్వాగతించారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది నిధులు పెరగడం హర్షణీయమని తెలిపారు. వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల నాయీ బ్రాహ్మణుల నుంచి సానుకూల స్పందన వస్తోందని తెలిపారు. అలాగే దేవాలయాల పాలక మండళ్లలో నాయీ బ్రాహ్మణులకు ఒకరికైనా అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25,000 వేతనం ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. ఇంకా "ఆదరణ3" పథకం కింద ఆధునిక పరికరాలు త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాలకవీటి విజయకుమార్, ఎస్.సి చిన్న రంగస్వామి, గౌడ్ ఈరన్న, వడ్డే మాన్ ఈరన్న, ఆరికేరి ముని స్వామి, పసుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ దిష్టిబొమ్మ దహనం వైఎస్సార్సీపీ ఆందోళ



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బుధవారం వైఎస్సార్సీపీ నాయకులు ఏబీఎన్ న్యూస్ ఛానల్, ఆంధ్రజ్యోతి పత్రికలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ సమన్వయకర్త కె.రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఛానల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,ఆ సంస్థ అధినేత రాధాకృష్ణ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆంధ్రజ్యోతి పత్రిక ప్రతులను కూడా దహనం చేశారు. తరువాత టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన నాయకులు, తితీవి ఛానల్, ఎడిటర్ మరియు సంబంధిత సిబ్బందిపై కేసు నమోదు చేయాలని కోరుతూ సిఐ కు ఫిర్యాదు చేశారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.బాధ్యతాయుత మీడియా సంస్థగా వ్యవహరించాల్సిన వారు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. మండల కన్వీనర్ బసిరెడ్డి మాట్లాడుతూ, తమ పార్టీ కార్యక్రమాలకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక మీడియా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. అమరావతి రాజధాని అంశంపై కూడా కొందరు లాభాల కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మహిళలపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పే వరకు తమ పోరాటం కొనసాగు తుందని నాయకులు స్పష్టం చేశారు.వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నారాలోకేష్ ను కలిసిన క్లస్టర్ ఇంచార్జ్‌లు



**పెద్దకడబూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామానికి చెందిన సొసైటీ ఛైర్మన్ , క్లస్టర్ ఇంచార్జి కందనాతి నరసప్ప గంగులపాడు గ్రామానికి చెందిన బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ క్లస్టర్ ఇంచార్జ్ బాబురావు లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను గురువారం కలిశారు విజయవాడలో క్లస్టర్ ఇంచార్జ్ లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. నారా లోకేష్ ను కలిసి మంత్రాలయం నియోజకవర్గం లో పెద్దకడుబూరు మండలంలో పలు రాజకీయ విషయాలను లో నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు పార్టీ బలోపేతానికి క్లస్టర్ పరిధిలో కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నారు లోకేష్ తెలిపినట్లు వారు విలేకరులకు తెలిపారు

## వైద్య ఉద్యోగుల ధర్మపోరాటం రెండో రోజు కొనసాగింపు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్య ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి రెండో రోజు నిరసన కొనసాగించారు. 29 డిమాండ్ల పరిష్కారమే తమ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. బాలు నాయక్ మాట్లాడుతూ సిబ్బంది కొరత వల్ల రోగులకు సేవలు అందించడంలో ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. పోస్టుల భర్తీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతన పెంపు, ఎన్‌హెచ్ఎం మరియు కాంట్రాక్ట్ సిబ్బందికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఏప్రిల్ 10, 11 తేదీల్లో మరింత తీవ్ర నిరసనలు చేపడతామని హెచ్చరించారు.పలువురు వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇస్తున్న ఇమ్రాన్ భాష



**చాగలమర్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ప్రస్తుత వేసవికాలం పరిస్థితులకు అనుగుణంగా నీటి భద్రతా చర్యలు చేపట్టాలని మండల నీటి భద్రత ప్రత్యేక అధికారి ఇమ్రాన్ భాష అన్నారు. గురువారం జలదార కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ , వి బి జి రామ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ భాష మాట్లాడుతూ వేసవికాలంలో నీటి తాపం లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగం ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నీటి భద్రత జలధార కార్యక్రమంలో చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి చర్చించడమైనది. ఈ సమావేశానికి నూతన తహసిల్దార్ ఫణీంద్ర, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్, ఏవో రాజేంద్రప్రసాద్, సచివాలయ సిబ్బంది, వి బి జి రామ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారం, టీకాల గురించి వివరిస్తున్న డాక్టర్ ప్రత్యూష



**చాగలమర్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాలు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గురువారం ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రత్యూష , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుశీల ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రవేట్ మేటర్నిటీ ఆస్పత్రిలో కూడా పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ , సిడిపిఓ నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ చిన్నపిల్లలకు మొబైల్ దూరంగా ఉంచాలన్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నుండి ఆహారం తెచ్చి పిల్లలకు ఇవ్వరాదని, ఇంటిలో సహజంగా చేసిన ఆహారాన్ని మాత్రమే ఇవాళ అన్నారు. చిప్స్, కురుకురే వంటి జంక్ ఫుడ్స్ కు బదులుగా శనగలు, పప్పులు, పల్లీలు, చిరుధాన్యాలతో తయారైన పాప్ కార్న్, పండ్లు ఆరోగ్యకరమైన స్నాక్స్ ను వినియోగించాలని సూచించారు. పౌష్టికాహారంతో పాటు సరైన సమయానికి టీకాలను వైద్య సిబ్బంది చే వేయించాలని సూచించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ పౌష్టికాహార తయారీ పోటీలను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని తెలిపారు. చిన్నపిల్లల మానసిక, శారీరక పరిపక్వత కోసం బొమ్మల తయారీ తదితర పోటీలను నిర్వహించాలన్నారు. హానికరా అలవాట్లు మార్చుకోవాలని ఆమె సూచించారు. చక్కెరకు దూరంగా ఉంచాలని జ్ఞాపక శక్తి ఆలోచన వికాసం చిన్నపిల్లలకు దెబ్బతింటాయన్నారు. చిన్నపిల్లలకు మొబైల్ ఇవ్వడం ద్వారా కంటి చూపు, మెదడు అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఇవ్వాలన్నారు. దీంతో రోగ నిరోధక శక్తి పెరిగి మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు. చిన్నపిల్లలను ఇంట్లో బయట ఆడుకునేందుకు వీలు కల్పించాలన్నారు. శారీరక నైపుణ్యాలు మెరుగవుతాయని తెలిపారు. ఎక్కువ సమయం చిన్న పిల్లలతో గడపాలని ఇందువల్ల వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భవతులు, కిషోర బాలికలు, పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఐడియథాన్‌లో జీడీసీ విద్యార్థులకు ప్రథమ బహుమతి



**బనగానపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (జీడీసీ), బనగానపల్లెకు చెందిన బి.ఎస్సి ఆనర్స్ జూలజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సర్క్యులర్ ఎకానమీ ఐడియథాన్‌లో ప్రథమ బహుమతిని సాధించి కళాశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ లలిత మాట్లాడుతూ విజయవాడలో నిర్వహించిన ఈ పోటీలను ప్రాజెక్ట్ డైరెక్టరేట్ పీఎంఉష, ఉన్నత విద్య కమిషనరేట్ మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు."ఆకృతి – లైవ్ ట్రాక్" అనే జట్టు పేరుతో పాల్గొన్న విద్యార్థులు అరటి నారతో శానిటరీ నాప్‌కిన్స్ తయారీ అనే వినూత్న ప్రాజెక్టుతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ విజేతల బృందంలో టి. నాగ తారకేశ్వరి, ఎం. మయూరి, కె. సుమలత రెడ్డి ఉన్నారు. వీరు బి.ఎస్సి ఆనర్స్ జూలజీ విద్యార్థులు. ఈ ప్రాజెక్టుకు బోటనీ విభాగం అధ్యాపకురాలు డా. జె. వసుంధరమ్మ మార్గదర్శకత్వం వహించారు. విజేతలకు 15,000 నగదు బహుమతి ప్రదానం చేయబడింది. ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులు మరియు మార్గదర్శక అధ్యాపకురాలిని అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ నిరంతరం సహకారం అందిస్తున్న ఉన్నత విద్య కమిషనర్ మరియు పీఎంఉష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. నారాయణ భరత్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం మరియు పర్యావరణ బాధ్యతను ప్రతిబింబిస్తుందని ఆమె పేర్కొన్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు విజేతలను అభినందించారు.

## నూతన తహసిల్దార్‌గా ఫణీంద్రుడు



**చాగలమర్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త,** చాగలమరి మండలం నూతన తహసిల్దార్ గా ఫణీంద్రుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఫుల్ అడిషనల్ చార్జి తాసిల్దారుగా విధులు నిర్వహించిన విజయ్ కుమార్ యధావిధిగా డిప్యూటీ తాసిల్దారుగా చాగలమర్రి మండల కేంద్రంలో తహసిల్దారు కార్యాలయంలో యధావిధిగా కొనసాగుతున్నారు. నూతన తాసిల్దారుగా విధుల్లో చేరిన ఫణీంద్రుడు అమరావతిలో సీ సీ ఎ ల్ఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చాగలమర్రి కి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, భూమి సర్వేలు, జనగణన, తదితర అంశాలపై సచివాలయ సిబ్బంది ద్వారా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. వివిధ రకాల భూ సమస్యలను, రస్తా పోరంబోకు, వాగు పోరంబోకు, నదీ తీర ప్రాంతాలలోని అక్రమ తవ్వకాలు, భూ కబ్జాలపై సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులచే సర్వే నిర్వహించి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎన్నో సంవత్సరాల కాలం నుండి భూ సమస్యలతో సతమతమవుతున్న రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఆయన తెలిపారు.

## చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి



**బనగానపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** సిపిఐ అగ్రనేత, భూ పోరాటాల యోధుడు అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సిపిఐ మండలకార్యదర్శి శివయ్య మాట్లాడుతూ, కృష్ణా జిల్లా దివి తాలుకా మంగళాపురం గ్రామంలో ఉన్నత కుటుంబంలో జన్మించిన చంద్ర రాజేశ్వరరావు ఉన్నత విద్యను అభ్యసించి, తన యావదాస్తిని పేద ప్రజల కోసం అంకితం చేశారని పేర్కొన్నారు. చల్లపల్లి జమీందార్‌పై పోరాడి వేల ఎకరాల భూమిని పేదలకు పంచిన భూ పోరాట యోధుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. మరణ సమయానికి కూడా తన వద్ద ఇవ్వడానికి ఆస్తి ఏమీ లేదని, ఎవరికి బాకీ లేనని, తన వద్ద ఉన్న దుస్తులు, పుస్తకాలను మాత్రమే విడిచిపెట్టిన మహనీయుడని ఆయన గుర్తుచేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు సుబ్బారెడ్డి, సిపిఐ మండల సమితి సభ్యులు ఖాదర్,సుబ్బయ్య,మహిళా సమాఖ్య మండలకార్యదర్శి స్వరూప,నర్సమ్మ పాల్గొన్నారు.

## రవ్వలకొండలో సామాజిక సమరసత సమ్మేళనం



**బనగానపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ బనగానపల్లె ప్రఖండ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని రవ్వలకొండ హట్టి మునిస్వామి దేవస్థానంలో సామాజిక సమరసత సమ్మేళనం ఘనంగా నిర్వహించబడినట్లు జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ గెలగాని ఓబుల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సుమారు 120 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సహ సంఘటన మంత్రి వినాయకరావు దేశ్పాండే హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందినవారు కాదని, యావత్ భారతదేశానికి చెందిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. భారత జాతిని జాతీయ భావంతో ముందుకు నడిపించిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. బలవంతపు మతమార్పిడులు దేశానికి హానికరమని, హిందూ ధర్మం గొప్పతనాన్ని స్వాతంత్రం ముందే బహిరంగంగా ప్రస్తావించిన నాయకుల్లో అంబేద్కర్ ముఖ్యుడని తెలిపారు. అలాగే బాబు జగ్జీవన్ రామ్ 50 సంవత్సరాల పాటు ఎంపీగా కొనసాగి ప్రపంచ రికార్డు సృష్టించారని, సామాజిక సమరసత కోసం కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడని అన్నారు. చిన్ననాటి నుంచే అంటరానితనాన్ని ఎదిరించిన ఆయనను ఏ ఒక్క కులం లేదా మతానికి పరిమితం చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతులను విశ్వహిందూ పరిషత్ ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఇతర మతాల్లోకి మారిన వారు తిరిగి స్వధర్మంలోకి రావాలని, దేశ అభివృద్ధి కోసం బలవంతపు మతమార్పిడులు నివారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ ప్రాంత సంఘటన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమోళీశ్వర రెడ్డి, కార్యదర్శి కిషోర్ కుమార్, మాతృశక్తి జిల్లా సంయోజకురాలు గంగాభవాని దేవి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ ప్రముఖులు వేణుగోపాలయ్య, మారుతి రవికుమార్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, సురేష్ బాబు, వ్యాపారవేత్తలు నాగిరెడ్డి, జగన్నాథరెడ్డి, విశ్వనాథ రెడ్డి, మాదిగ దండోరా నాయకులు, ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు చౌరయ్య, రాజు, శివుడు హాజరయ్యారు. పట్టణంలోని వివిధ కుల సంఘాల నాయకులు, మర్చంట్ అసోసియేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## ఏబీఎన్ ఛానెల్ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలి



**డోన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఏబీఎన్ ఛానల్ రాధాకృష్ణ మహిళలపై చేసిన అనుచిత వాక్యాలపై గురువారం డోన్ పట్టణ పోలీస్ స్టేషన్లో వైసిపి అధినేత పిలుపుమేరకు వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో పట్టణ సీఐ ఇంతియాజ్ భాష కు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై తీవ్ర అభ్యంతరమైన వ్యాఖ్యలు చేసినందుకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఏబీఎన్ ఛానల్ అధినేత రాధాకృష్ణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండ ఉండడంతోనే ఈ విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న కూడా ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం చాలా దారుణం అని పేర్కొన్నారు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ ఛానల్ అధినేత రాధాకృష్ణను అరెస్ట్ చేసి మహిళలకు క్షమాపణ చెప్పే విధంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు గారు,ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి గారు,జడ్పీటీసీ రాజ్ కుమార్ గారు, నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ గారు, పట్టణ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి గారు, మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్ గారు, రాజేంద్రనాథ్ రెడ్డి 30 వ వార్డు గద్దం సురేష్ పాలుట్ల రఘురామ్ మాజీ కౌన్సిలర్లు మహేశ్వర రెడ్డి ,ఆర్ట్ రమణ నాగేంద్ర మూర్తి రఫీ 26వ వార్డు రవి గౌడ్ చలంవంశీ డీలర్ కృష్ణ వడ్డే రంగస్వామి డీలర్ సుంకన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

**డోన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి లో చేరుట కొరకు ఈనెల 12వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది అని ప్రిన్సిపాల్ శ్రీ కేశిరాజు శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున విద్యార్థులందరూ 8:30 గంటలు నిమిషాలకు పరీక్ష కేంద్రానికి చేరుకొని పరీక్ష పర్యవేక్షకుని సూచనలను గ్రహించగలరని కోరారు హాల్ టికెట్స్ లో తమ ఫోటోస్ స్పష్టంగా లేని మరియు ఫోటోస్ గారు రాణి విద్యార్థులందరూ తమ వెంట రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు హాల్ టికెట్స్ తీసుకొని పరీక్ష కేంద్రాల్లోకి రావాల్సి ఉంటుందని తెలిపారు మోడల్ స్కూల్ లోనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## బాల్య వివాహాలపై కళాజాత కార్యక్రమం..



**వెల్దుర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వెల్దుర్తి, కృష్ణగిరి మండలాలలో బాల్య వివాహాలు, కౌమార గర్భ నిరోధానికి సంబంధించి గురు వారం ప్రచార రథం వెల్దుర్తికి చేరుకుంది"ప్రచార రథం" ద్వారా కళాజాత బృందం చే వెల్దుర్తి పట్టణంలోని రామాలయం వద్ద ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. బాల్య వివాహ విముక్తి ప్రచార రథం" ద్వారా కళాజాత ప్రదర్శనలు నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు కళాజాత బృందాలు పాటలు, నాటికలు, నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాయి.నాగన్న నేతృత్వంలో కళాజాత బృందం ఆధ్వర్యంలో , బాల్య వివాహాలు మరియు కౌమార గర్భాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్య అతిథి టిడిపి నాయకుడులిని జ్ఞానేశ్వర్ గౌడ్ హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు జరిగితే జరగబోయే సమస్యలు గురించి బాలికలకి తెలియజేసారు.వెల్దుర్తి ప్రాజెక్ట్ ఐసిడిఎస్‌లుక్ సర్ మాట్లాడుతూ ప్రజలను ఆకట్టుకోవడంలో మాటకంటే పాట ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ఈ ప్రచార రథం ద్వారా బేటీ బచావో –బేటీ పడావో" పాటు,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలతో ప్రతిజ్ఞచేయించారు. ఐసిడిఎస్ వెల్దుర్తిప్రాజెక్ట్ సూపర్వైజర్లు పద్మావతి, సరస్వతి,శ్రీదేవి, సుగుణ, సునీత,బాలికలు,ప్రజలు పాల్గొన్నారు.

## గర్భవతులు, చిన్నపిల్లల, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలి



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** గర్భవతులు, చిన్నపిల్లల తల్లులు పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యంగా జీవించాలని ఆళ్లగడ్డ పట్టణ ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.నరసింహ అంగన్వాడీ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ తెలిపారు. గురువారం పట్టణ ఆరోగ్యకేంద్రంలో పోషన్ పక్వాడ ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 9 నుంచి 23వ తేది వరకు పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించి పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే చిన్నపిల్లల తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని చిన్నపిల్లలకు ప్లాస్టిక్ కవర్‌లో నిల్వ ఉంచిన చీప్స్, కుర్‌కురే వంటివి ఆహారంగా అందించరాదన్నారు. ఇళ్ళల్లో క్రెప్స్‌గా తయారుచేసిన ఆకుకూరలు, కూరగాయాలు, గుడ్లు పోషకాహారంగా అందించాలన్నారు. అలాగే సెల్‌ఫోన్ చూపిస్తు పిల్లలకు ఆహారం తినిపించరాదని వాటి వల్ల నష్టాలు ఉన్నాయన్నారు. పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. అనంతరం ఐరన్, కాల్షియం మాత్రలు అందించి వైద్యపరీక్షలు నిర్వహించారు. గర్భవతులు, చిన్నపిల్లల తల్లులు, పాల్గొన్నారు.

## జనగణనను పకడ్బందిగా చేపట్టాలి



**కొత్తపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** జనగణనను విధులను పకడ్బందిగా నిర్వహించాలని తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడివో మేరి తెలిపారు. గురువారం మండల కేంద్రం కొత్తపల్లి ఎంపీడివో కార్యాలయంలో జనగణన ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణలో హౌస్‌బుక్కు, డిజిటల్ డేటా సేకరణ, మొబైల్‌యాప్ వినియోగం 33 ప్రశ్నావలిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగణన చేసే వారు ఏ ఒక్కటి వదలకుండా క్షేత్రస్థాయిలో ఉన్నవి ఉన్నట్లుగా నమోదుచేయాలన్నారు. తొలిదశలో నివాస గృహాలతో పాటు అన్నిరకాల కట్టడాలు, కుటుంబ వివరాలు సేకరించాలన్నారు. రెండవ విడతలో వ్యక్తిగత వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఏ ఒక్కటి వివరాలు సైతం ఎక్కడ కూడ బయటకు వెళ్లకుండా నేరుగా సర్వర్‌లో భద్రపరిచే సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు. సర్వేచేయడానికి వచ్చిన ఉద్యోగులకు ప్రజలు సహకరించాలన్నారు. ఈసర్వేను బట్టి ప్రభుత్వం వారికి ఏవిధంగా సాయం చేయాలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డిప్యూటి తహశీల్దార్ ఆరుణ, రీసర్వే డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, పీఆర్ఏఈ మద్దిలేటి పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలు..

**కర్నూలు విద్య, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి వెంకట బసవరావు అదేశాల మేరకు యూనివర్శిటి పరిధిలో డిగ్రీ సెకండ్ సెమిస్టర్ (సప్లమెంటరీ), నాల్గవ సెమిస్టర్ (రెగ్యులర్,సప్లమెంటరీ), 6వ సెమిస్టర్ (సప్లమెంటరీ), పరీక్షలు 10-04-2026 నుండి 07-05-2026 వరకు జరుపుటకు ఏర్పాటు చేసినట్లు పరీక్షల డీన్ ఆచార్య నాగస్వరం నరసింహులు తెలిపారు. యూనివర్శిటి పరిధిలో 48 పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న ఈ పరీక్షలకు రెగ్యులర్ 7282 సప్లమెంటరీ 10,372 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరవుతున్నారని పరీక్షల నిర్వహణాధికారులు తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఆన్‌లైన్ హాల్‌టిక్కెట్‌తో పాటు అరగంట ముందు పరీక్షా కేంద్రంకు చేరుకోవాలని అధికారులు తెలిపారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

– ప్రత్యేక అధికారి డా.నాగప్రసన్న



**రుద్రవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మండలంలోని ఆలమూరు గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారి డాక్టర్ నాగ ప్రసన్న వేసవిని దృష్టిలో వుంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ఏర్పాటులో భాగంగా మజ్జిగ పంపిణి చేశారు. గురువారం చలివేంద్రం ఏర్పాటు అనంతరం ప్రత్యేక అధికారి డా.ప్రసన్న మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడిని దష్టిలో పెట్టుకొని గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు ఇంటింటి చెత్తసేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శి పాములేటిని ఆమె అదేశించారు. ఈసమావేశంలో పంచాయితీ కార్యదర్శి గొల్ల పాములేటి, చీలబోయిన చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు పత్తి బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు పత్తి బాచిపల్లి నారాయణ, పత్తి లక్ష్మీనారాయణ, ఉపాధి హామి సహాయకుడు గుర్రప్ప, గ్రామనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్



**కర్నూలు అర్బన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మీడియా ముసుగులో రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్న ఏబీఎన్ న్యూస్ ఛానల్ మరియు ఆంధ్రజ్యోతి పత్రికపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేమూరి రాధాకృష్ణపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐ కు వినతి పత్రం సమర్పించిన వైసిపి నాయకులు. ఇటీవల 04042026 తేదీన ప్రసారం చేసిన"కర్నూల్ కార్పొరేషన్ లో అక్రమాలు" అనే కథనం పూర్తిగా అసత్యాలతో నిండి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కథనం ద్వారా ప్రజల్లో అనవసర గందరగోళం సృష్టించడం మాత్రమే కాకుండా, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారుల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. బాధ్యతాయుతమైన జర్నలిజం పాటించాల్సిన ఏబీఎన్ ఛానల్ ఆంధ్రజ్యోతి ఇలా నిరాధార ఆరోపణలు చేయడం ఖండనీయమన్నారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలను వెంటనే నిలిపి వేయాలని, వాస్తవాలను మాత్రమే ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రజలు కూడా ఇలాంటి అసత్య వార్తలను నమ్మకుండా నిజాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. షరీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కిషన్ ట్రేడ్ యూనియన్ స్టేట్ ప్రధాన కార్యదర్శి, లాజర్ జిల్లా సెక్రెటరీ, పత్తా భాష టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్, అంజి ప్రధాన కార్యదర్శి, శీను ప్రచారకమిటి ప్రెసిడెంట్ మరియు వైసీపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రాత కోట గ్రామపంచాయతీకి తగ్గిన ఆదాయం

**పగిడ్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి ఉత్తర్వుల మేరకు పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామపంచాయతీకి గురువారం సంత మార్కెట్ కు బండి మెట్టుకు పంచాయతీ కార్యదర్శి ఖాశీం , ప్రత్యేక అధికారి డాక్టర్ డిపి. విజయభాస్కర్ ఆద్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. సంత మార్కెట్ రూ.87300లు, బండిమెట్ట రూ.110000లు పాట పాడి పల్లె మాదిగ రాముడు దక్కించుకొన్నారు. గత సంవత్సరం సంత మార్కెట్ రూ. 90100లు, బండి మెట్ట రూ.100100లుకు పల్లె మాదిగ రాముడు దక్కించుకోవడం జరిగింది. ఈసంవత్సరం కూడా పల్లె మాదిగ రాముడు దక్కించుకోవడం విశేషం. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం గ్రామపంచాయతీ కి రూ.3800లు ఆదాయం తగ్గింది.వేలం పాటల్లో 7మంది పాల్గొన్నారు. అంబటి శివశంకరరెడ్డి, డి.ఉశేన్, డాక్టర్ నాగేశేషులు, మహబూబ్ భాష, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు పాల సరఫరాలో ఇబ్బందులు..



**వెల్దుర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని సచివాలయం-2 పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు పాల ( మిల్క్ ఓటిపి ) సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ( ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత, అంగన్వాడీల సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల డెవలప్‌మెంట్ అధికారి ( ఎంపీడీవో )కు వారు గురువారం లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. అంగన్వాడి కేంద్రం ద్వారా అందించాల్సిన పాలు సకాలంలో అందడం లేదని, దీనివల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లోని లబ్ధిదారులు ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంఎస్‌కే సిబ్బంది పనితీరులో లోపాలు ఉన్నాయని, సరఫరా వ్యవస్థలో ఆలస్యం, నిర్లక్ష్యం చోటుచేసుకుంటోందని ఆరోపించారు. అందువల్ల, ఆ స్థానంలో మరొక బాధ్యతాయుత వ్యక్తిని నియమించి, పాలు మరియు ఇతర పోషకాహార సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ వినతిపత్రంపై అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత, ప్రాజెక్టు అధ్యక్షురాలు సంధ్యారాణి, జిల్లా నాయకురాలు ఈదమ్మ, అంగన్వాడి ప్రతినిధుల బృందం సంతకాలు చేసి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లూకు , ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డికి సమర్పించారు.

## నిరుపేద చిన్నారులకు పాదరక్షలు పంపిణీ

: సేవలోనే ఆత్మసంతృప్తి..



**వెల్దుర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త ;** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జాడవాలి గాని రెడ్డి నగర్ లో నివాసముంటున్న నిరుపేద చిన్నారులు మండే ఎండల్లో చెప్పులు లేకుండా తిరుగుతు ఇబ్బంది పడడం గమనించిన వెల్దుర్తి లోని శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి కన్వీనర్ సురేష్ యాదవ్ హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు ఆధ్వర్యంలో గురువారం వారికి పాదరక్షలు ఇప్పించి చిన్నారులకు పంపిణీ చేయించారు. అదేవిధంగా నిరుపేదలకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా హరిసింహనాయుడు మాట్లాడుతూ సురేష్ యాదవ్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రచారానికి దూరంగా ఉంటున్నారన్నారు. చిన్నారుల పాదాలు మండే ఎండకు కాలకుండా పాదరక్షలు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఆయన కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమవంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, సమాజంలోని నిరుపేదలకు తమ చేతనైన సహాయం అందించాలని ఆయన కోరారు. సేవలోనే తనకు ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఈశ్వరయ్య, అంజి, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అడ్డుకుందాం.. బాలికల హక్కులను కాపాడుదాం..!




**క్రిష్ణగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** బాల్యవివాహాలను అడ్డుకొని బాలికల హక్కులను కాపాడుదామని ఐ.సి.డి.యస్ మరియు కళాజాత బృందం సభ్యులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కోసం ఐ.సి.డి.యస్ వారి అధ్వర్యంలో బాల్యవి వాహా విముక్తి రథం ఏర్పాటు చేశారు. ఈ బృందం వారు చిన్న వయస్సులో బాలికలకు వివాహం చేయడం వలన గర్బవతులు అయి శిశువు, తల్లులు మరణాలు జరుగుతాయన్నారు. పుట్టే పిల్లలు కూడ పరిణితి చెందకుండా జన్మిస్తారన్నారు. కనుక బాలికలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయకూడదన్నారు. ఎవరైన అతిక్రమించి వివాహం జరిపిస్తే వారిపై చట్టప్రకారం శిక్షలు అమలు అవుతాయన్నారు. తల్లిదండ్రులకు, బందువులకు 2 సంవత్సరాల జైలుశిక్ష ఉంటుందన్నారు. వివాహాలు జరిపించే పంతులు, భజంత్రీలు, మరియు పెండ్లిలో పాల్గొనేవారికి 2సంవత్సరాలు జైలుశిక్ష లక్ష రూపాయలు జరిమానా విదిస్తారన్నారు. నారయణ కళాజాత బృందం సభ్యులు, ప్రొటెక్షన్ అదికారిదీపరాణి, కౌన్సులర్ నాగేశ్వరావు, సునీత, సూపర్ వైజర్ సునీత, సుగుణమ్మ, అంగన్‌వాడి కార్య కర్తలు సుజాత, రజినీదేవి, గంగభవానీ మరియు ఐ.సి.డి.యస్ సిబ్బంది,ఆయా పాఠశాలల ఉపాద్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఎబియన్ ఆంధ్రజ్యోతి పై పోలీసులకు ఫిర్యాదు



**నందికొట్కూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ఈ నెల 4వ తేదీన ఎబియన్, ఆంధ్రజ్యోతి లో వచ్చిన అవమానకరమైన విధంగా పబ్లిష్ చేయడంపై వైసిపి నాయకులు మండిపడ్డారు. గురువారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు మన్సూర్‌బాష ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చి సి.ఐ.ప్రవీణ్ కుమార్‌రెడ్డికి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని వైయస్సీ ర్సీపిని లక్ష్యంగా పెట్టుకొని పూర్తిగా అదారరహితమైన, మహిళలను ఆవమాన పరిచే చర్యలుగా ఉన్నాయని కావున దీనిపై ఎబిఎన్, ఆంధ్రజ్యోతి యజమాని వేమూరి రాధాకృష్ణ పై వెంటనే చట్టపరంగా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సతీష్‌రెడ్డి, జె.సురేష్‌బాబు, చింతా విజ్జి, మాదూరి, రవిజయప్రకాష్, సులోచనమ్మ, పాల్గొన్నారు.

## బొందిమడుగుల చెరువుపై ఏకపక్ష పెత్తనం వద్దు



**తుగ్గలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** గత కొన్ని ఏళ్లుగా ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు గ్రామస్తులందరికి తెలియకుండా సొసైటిని నడుపు తున్నారని, గ్రామంలో మిగిలిన 15 కులాల వారికి అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపిస్తు చెరువు వద్ద అన్ని కులాలు ఆందోళనలు చేపట్టారు. గురువారం మత్స్యశాఖ అధికారులు స్కిల్ టెస్ట్ నిర్వహించడానికి గ్రామానికి వస్తున్నట్లు గ్రామంలో కనీసం దండోరా ద్వారా గానీ ఇతర వర్గాల ద్వారా గాని గ్రామస్తులకు సమాచారం ఇవ్వలేదని గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామంలో 15కు పైగా కులాల వారు నివసిస్తూన్నారని, చెరువుపై అందరికి సమాన హక్కు ఉండాలని వారు డిమాండ్ చేశారు. సొసైటిలో చేరడానికి స్కిల్ టెస్ట్ అవసరమని అధికారులు చెబుతున్న నేపథ్యంలో గ్రామంలోని అన్ని వర్గాల వారికి శిక్షణ పొందేందుకు సమయం కావాలని కోరారు. ప్రస్తుతుల దృష్ట్యా నేడు జరగాల్సిన స్కిల్ టెస్టును తక్షణమే రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శిక్షణ పొందేందుకు కనీసం 2 నుండి 3 నెలల కాలం గడువు పొడిగించి అందరికి అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరారు. అధికారులు పారదర్శకత పాటించకపోతే ఆందోళన ఉధృతమం చేస్తామని హెచ్చరించారు. ఈ అన్యాయాన్ని అరికట్టి సామాన్యులందరికి మత్స్య సొసైటిలో సభ్యత్వం పొందేలా తగిన గడువు ఇవ్వాలని కోరారు. అనంతరం మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఏడి సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్‌సి. చైర్మన్ నవీన్‌కుమార్, ఫిషర్స్ అడిషినల్ డైరెక్టర్ చంద్రశేఖర్,స్తానికులు పాల్గొన్నారు. **మత్స్యకారుల స్కిల్‌టెస్ట్ వాయిదా:** మండల పరిధిలోని బొందిమడుగులగ్రామంలో గ్రామస్తుల అభ్యంతరాల మేరకు సిల్‌టెస్ట్‌ను వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అందరికి సమాన అవకాశాలు కల్పించే విధంగా తదుపరి చర్యలు తీసుకొని త్వరలో తేదీని ప్రకటిస్తామని మత్స్యశాఖ అధికారులు తెలిపారు.

## ఎబియన్ ఆంధ్రజ్యోతి పై పోలీసులకు ఫిర్యాదు



**ఆలూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** ఈ నెల 4వ తేదీన ఎబియన్, ఆంధ్రజ్యోతి లో వచ్చిన అవమానకరమైన విధంగా పబ్లిష్ చేయడంపై వైసిపి నాయకులు మండిపడ్డారు. గురువారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో వైసిపి నాయకులు జి.కె.మల్లికార్జున ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చి స్తానిక పోలీసు స్టేషన్‌లో వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని వైయస్సీ ర్సీపిని లక్ష్యంగా పెట్టుకొని పూర్తిగా అదారరహితమైన, దూషణాత్మక వాఖ్యాలు చేయబడ్డాయని, మహిళలను ఆవమాన పరిచే చర్యలుగా ఉన్నాయని కావున దీనిపై ఎబిఎన్, ఆంధ్రజ్యోతి యజమాని వేమూరి రాధాకృష్ణ పై వెంటనే చట్టపరంగా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్దన్, వి.జాన్, సోము, స్తానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన 8వ పక్షత్సవ పోషణ కార్యక్రమం



**నందికొట్కూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఈ నెల 9 నుండి 23 వరకు జరిగే గర్భవతులకు, బాలింతలకు 8వ పోషణ పక్షోత్సవ కార్యక్రమం లో బాగంగా గురువారం స్తానిక ప్రభుత్వ వైద్యశాలలో శిశు సంక్షేమశాఖ సిడిపిఓ మంగవల్లి గర్భధారణ సమయంలో ఆహార మరియు సంరక్షణ, గర్భిణీ పరీక్షల ప్రాముఖ్యత, గర్భధారణలో సరైన బరువు పెరుగుదల, పుట్టిన వెంటనే తల్లిపాలు ప్రారంభం మరియు పూర్తిగా తల్లిపాలు ఇవ్వడం సరైన వయస్సులో అనుభంధ ఆహారం ప్రారంభించడంపై గర్బవతులకు, బాలింతలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, పిల్లల కోసం స్తానికంగా లభ్యమయ్యే పోషకాహారవంటకాల ప్రదర్శన, గర్బిణీల కోసం ఏఎన్‌సీ శిబిరాలు, అంగన్వాడీ కార్యకర్తలు,లబ్దిదారులు, స్వయం సహాయక సంఘాలు, సమాజ సభ్యుల భాగస్వామ్యం తో పోషణ్ ర్యాలీలు నిర్వహించి, ప్లేకార్డులతో ప్రచారం చేయడం జరుగుతుందని సిడిపిఓ తెలిపారు. డా.శ్వేత,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ,వెంకటేశ్వరమ్మ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ డిఫెన్సు అకాడమీ పరీక్షల్లో 46 వ ర్యాంకు



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** నేషనల్ డిఫెన్సు అకాడమీ(యన్‌డిఎ) పరీక్షల పలితాలు ఈ నెల 8న వెలువడ్డాయి. జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామానికి చెందిన విశ్వనాదరెడ్డి కుమారుడు కోవిద్‌రెడ్డి ఎన్‌డిఎ పరీక్షా పలితాల్లో ఆల్ ఇండియా ర్యాంక్–46 సాధించి రాష్ట్రానికి కీర్తిని తెచ్చాడు. ఈ సందర్భంగా కోవిద్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ నేను ఆల్ ఇండియా ర్యాంక్–46 సాధించానని నమ్మడానికి కొన్ని క్షణాలు పట్టిందన్నారు. జీవితంలో నేను పొందిన అత్యంత సంతోషకరమైన క్షణం ఇదేనని అన్నారు. రక్షణ దళాలలో చేరాలనే తన కల త్వరలో సాకారం చేసుకోబోతున్నానన్నారు. యుపిఎస్‌సి ఎన్‌డిఎ, ఎన్ఎ వ్రాత పరీక్షల్లోఎంపికైన అభ్యర్థులను రక్షణ మంత్రిత్వశాఖ సర్వీస్ సెలక్షన్ బోర్డ్ ఇంటర్వ్యూలకు ఆహ్వానించిందన్నారు. తన జీవితాన్ని తీర్చిదిద్ది, తన లక్ష్యాన్ని సాధించే సామర్ధ్యాన్ని కల్పించిన ఉపాధ్యాయులందరికి, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టేలా చూడండి

**– ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారెడ్డి**



**మంత్రాలయం, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టేలా చూడాలని ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారెడ్డి ఆదేశించారు. గురువారం ఉపాధి సిబ్బందితో స్థానిక కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెల రోజులకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ గురించి అన్నిగ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా నిర్వహించాలని సూచనలు చేశారు. అలాగే ఉపాధి కూలీలకు ఉదయం 6 గంటలకు బయలుదేరి నాలుగు గంటల సమయం పని ప్రదేశంలో ఉండి, 11 గంటల వరకు ఎన్ఎంఎంఎస్ ఫస్ట్ ఫోటో మరియు రెండో ఫోటో క్యాప్చర్ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో కూడా 200 మందికి తక్కువ లేకుండా ఉపాధి పని కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ నూర్జహాన్, ఏపీఓ భక్తవత్సలం, ఈసీ రామ్మోహన్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మెడకు మొక్కజొన్న కంకులు కట్టుకుని నిరసన



**నంద్యాల, ఏప్రిల్ 9,ప్రభాతవార్త్రప్రతినిధి :** మొక్క జొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని గురువారము మొక్క జొన్న రైతులుమెడలో కంకులు వేసుకుని విన్నూతన రీతిలో కలెక్టరు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నంద్యాల జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండ రైతులు మొక్క జొన్న విస్తారంగా సాగు చేస్తున్నారు. అయితే దానికి గిటుట్టబాటు దర కల్పించాలని విన్నూత రీతిలో గురువారము ఉదయం నంద్యాల జిల్లాకలెక్టరు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అలాగే అకాలం వర్షాల వల్ల కుంకులకెఉ పురుగులు పట్టి నష్ట పోయాయిన ఎకరానిక రూ 40000 నష్టపరిహారము అందించాని డిమాండు చేశారు. మొక్క జొన్నకు గిట్టుబాటు దర కల్పించాలని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిరపసన తెలిపారు. అలాగే మద్దత్తు ధర రూ 2400 నుండి రూ 3549 గిట్టుబాటు దరతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను అదుకోవాలని డిమాండు చేశారు. రైతుల ఓట్లతో గెలిచిన నాయకులు నేడు రైతులను పట్టించుకోవడము లేదని రైతుసంఘు నాయకులు మండిపడ్డారు.మొక్క జొన్న రైతుల డిమాండు వెంటనే పరిష్కరించాలని లేదంటే అందోళలను మరింత ఉధృతము చేస్తామని హెచ్చరించారు.

## గూడూరులో చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీవో

**గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీ పరిధిలో గురువారం ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ ప్రారంభించారు. ఆయా గ్రామాల నుంచి గూడూరుకు వచ్చే ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు స్థానిక నగర పంచాయతీ అధికారులు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన చలి వేంద్రంలో కల్పించిన మంచి నీటి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ అధికారులు స్థానిక నగర పంచాయతీ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమీషనర్ రవిబాబు,తాహాశీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మంచి పౌష్టికాహారం

**– పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి – సీడీపీఓ ఢిల్లీశ్వరి**



**ఆదోనిరీగల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు నాణ్యమైన మంచి పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని సీడీపీఓ ఢిల్లీశ్వరి పేర్కొన్నారు. గురువారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులు, ప్రజలకు ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఈనెల 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు గాయత్రి, ఆశావర్కర్లు మీనాక్షి, రాణి, సూపర్‌వైజర్ సావిత్రి, నాగరంగమ్మ, నాగలోఖ్మ, మంగమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## జనగణన తొలిదశ శిక్షణ ప్రారంభం



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16 వ జనాభా గణన (2027) ప్రక్రియను మండలంలో ఎటువంటి లోపాలు లేకుండా, పకడ్బందీగా నిర్వహించాలని తహశీల్థార్ చంద్రశేఖర్ నాయక్ కోరారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన గణనకు ఎంపికైన ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని గురువారం తహశీల్థార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన లో భాగంగా మొదటి విడతలో ఇండ్ల గణన జా బితా నమోదు కార్యక్రమం మే 1 తేది నుండి మే 30 వరకు కొనసాగుతుందన్నారు. అధికారులు,సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాఠశాలలు, ఆస్పత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవరమన్నారు. డిప్యూటీ తహశీల్థార్ నాగన్న, మండల మాస్టర్ ట్రైనర్లు సాజిద్, స్వామినాదజన్, ఏఎస్ఓ హనుమంతు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల పాల్గొన్నారు.

## రెండు స్కూటర్లు ఢీ..



**మంత్రాలయం, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** మండలంలోని మాధవరం గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. వివరాల మేరకు... కర్ణాటక నుంచి స్కూటర్‌పై మంత్రాలయం వెళ్తున్న ఓ యువకుడు ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయడానికి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాయచూరుకు చెందిన తిమ్మారెడ్డి, పార్లపల్లి గ్రామానికి చెందిన అనిల్‌కుమార్‌లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన యువకులను మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మాధవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత..



**కోసిగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోసిగి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సిఐ అన్నారు.. గురువారం మండల పరిధిలోని దొడ్డి బెళగల్ రోడ్డులో ఎస్ఐ రమేష్‌రెడ్డితో కలిసి ఆయన పలు వాహనాలను తనిఖీ చేపట్టారు.. ఈ తనిఖీలలో రోడ్డు భద్రతలు, ట్రాఫిక్ నిబంధనలు గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు.. అంతకు ముందుగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని వారికి జరిమానాలు విధించారు.. సిఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని,అతి వేగంగా వాహనాలు నడపకూడదన్నారు.. ముఖ్యంగా డ్రైవింగ్ సమయంలో చరవాణిను ఉపయోగించరాదన్నారు.. ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలని సూచించారు.. వాహనదారులు తమ వాహనాలకు సంబందించిన చెల్లుబాటు అయ్యే సరైన పత్రాలను వెంట తెచ్చుకోవాలన్నారు..

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**– రూరల్ సీఐ నల్లప్ప – 12 స్పీడ్ స్టాపర్‌లు ఏర్పాటు**




**ఆదోనిటౌన్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారుల భద్రతకు పటిష్ట చర్్లయయు చేపడుతున్నట్లు రూరల్ సీఐ నల్లప్ప పేర్కొన్నారు. రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా ఆదోని రూరల్ సీఐ నల్లప్ప ఆధ్వర్యంలో 12 స్పీడు స్టాపర్‌లను గురువారం ఏర్పాటు చేశారు. ఇస్వీ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మహేష్‌కుమార్, సిబ్బందితో కలిసి ఆదోని–ఆలూరు, సిరుగుప్ప రహదారులపై వాహనాల వేగ నియంత్రణ కోసం మొత్తం 12 స్పీడ్ స్టాపర్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ధణాపురం, నారాయణపురం, సంతకూడ్లూరు గ్రామాల రోడ్ల వద్ద ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల సమీపంలో వాహనాల వేగం తగ్గి రోడ్డు ప్రమాదాలను నివారించబడతాయన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు

## మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ పోటీల్లో ఫైనల్ రౌండ్‌కు శివకీర్తి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న మై భారత్ బడ్జెట్ –2026 పోటీల్లో రాయలసీమ యూనివర్శిటి బయోటెక్నాలజీ విద్యార్థిని జె శివకీర్తిని వరి ్శటి వైస్ చాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు అభినందించారు. మై భారత్ బడ్జెట్ క్వెస్ట్–2026 కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోదీతో సమావేశానికి ఎంపికైన శివకీర్తిని పలువురు అభినందించారు. దేశ యువతలో కేంద్ర బడ్జెట్ 2026–27 ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కల్పించడం ద్వారా విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడం వికసిత్ భారత్ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ఈకార్యక్రమ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా అన్‌లైన్ క్విజ్‌తో పాటు వ్యాసరచన పోటీలకు దేశవ్యాప్తంగా 12 లక్షల మంది నమోదుచేసుకున్నారని అందులో తొలి రెండు దశలను దిగ్విజయంగా అధిగమించి శివకీర్తి ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించిందని ఆయన వివరించారు. ఈనెల 12, 13 తేదిల్లో జరిగే ఫైనల్ రౌండ్‌కు సంబంధించిన వేదికతో పాటు ఇతర వివరాలు త్వరలో తెలియజేస్తామంటూ మంత్రిత్వశాఖ ద్వారా వచ్చిన వర్తమానాన్ని శివకీర్తి వీసీకి అందించారు. ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి శివకీర్తి ఎంపికవడం వర్శిటికి ఎంతో గర్వకారణమని ఆచార్య ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు, వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలే పునాదులు



**మద్దికెర, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో ఆపద్బాంధవ సేవాసమితి మరియు కోలీ తిమ్మనన కోచింగ్ అండ్ ట్రైనింగ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ కోచింగ్ నిర్వహిస్తున్నారు. కోచింగ్ పొందుతున్న విద్యార్థులకు రూరల్ సీఐ పులిశేఖర్ చేతుల మీదుగా మెటీరియల్ అందజేశారు.సీఐ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థికి పుస్తకాలే పునాదులు అని, పునాదులు గట్టిగా ఉంటేనే ఎన్ని పిల్లలర్ల వేసైనా అంతస్తులు నిర్మించవచ్చని తెలిపారు. విద్యార్థి జీవితానికి భవిష్యత్ బాట ఒక చదువుతోనే సాధ్యమవుతుందన్నారు.ఉచితంగా ఇస్తున్న పుస్తకాలను సద్వినియోగం చేసుకుని మంచి ర్యాంకులు సాధించాలన్నారు.ఆపద్బాంధవ సేవాసమితి వ్యవస్థాకులు చొక్కాసునీల్‌కుమార్,యూటీఎఫ్‌నాయకులు విశ్వనాథ్, వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ కోలి పక్కీరప్ప,సేవా సమితి సహాయ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

## జనగణనను పగడ్బందీగా చేపట్టాలి



**దేవనకొండ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** భారతదేశ జనాభా గణన–2027 (ఫేజ్–1)ను ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్‌లు పగడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ సుదర్శనం ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు మూడు రోజుల శిక్షణ ప్రణాళిక, క్షేత్రస్థాయిలో నాణ్యమైన డేటా సేకరణ లక్ష్యంగా శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఈ శిక్షనలో జనాభా గణన చట్టపరమైన అంశాలు, గృహాల జాబితా సిద్ధాంతపరమైన అవగాహన, మొబైల్ యాప్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫీల్డ్ ట్రైనర్లు ఇద్దరు కలిసి సమన్వయంతో క్విజ్ టెస్టులు, రోల్ ప్లేలు, ప్రాక్టికల్ సెషన్ల ద్వారా శిక్షణను ఇంటరాక్టివ్‌గా నిర్వహించాలన్నారు. శిక్షణ సమయంలో డేటా గోప్యత, తటస్థత, సమాచారమిచ్చే వ్యక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, వంటి ముఖ్య సూత్రాలను ఎన్యూమరేటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయభాస్కర్, వీఆర్వో రాజన్న, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## ఘనంగా విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు



**మంత్రాలయం, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఆర్‌డీటీ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సా ్ధ ఇక ఎస్‌సీ సోదరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్డఈటీ సంస్థతో ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యేసేపు, యోహాను, ఎర్రన్న, తిక్కన్న, సంసోన్ పాల్గొన్ననరు.

## మానవతా సేవకు ప్రతీకగా నిలిచిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్



**హొళగుంద, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** మానవతా సేవకు ప్రతీకగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నిలిచారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎస్.కెంచప్ప పేర్కొన్నారు. గురువారం ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలను స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎస్.కెంచప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)ని స్థాపించి ఎందరికో ఉచితంగా విద్య, వైద్యం, మహిళా సాధికారత, వికలాంగుల సంక్షేమం వంటి అనేక రంగాల్లో చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సేవా మార్గంలో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీబీటీ ఆంజనేయులు, మూకమ్మ, నాగప్ప, శివకుమార్, కెంచప్ప, అంజనప్ప, రంగప్ప,ఈరప్ప, శేషి, వీరేష్, నాగ, పక్కీరప్ప,శివలింగ, మౌల ఉపాల్గొన్నారు

## పంచాయతీరాజ్ ఏఈఈగా మద్దిలేటి



**మద్దికెర, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెర పంచాయతీరాజ్ ఏఈఈగా మద్దిలేటి నియమితులయ్యారు. ఈయన గతంలో అనంతపురం జిల్లాలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం మద్దికెర మండలానికి డిప్యూటేషన్‌పై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నియమితులైనట్లు ఆయన తెలిపారు. ఈయనను పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోషక ఆహారంతోనే ఆరోగ్యం



**మహానంది, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః** పోషక ఆహార ం తీసుకుంటేనే చిన్నారులు ఆరోగ్యకరంగా ఎదుగుతారని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తోట కవిత అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పోషణ పక్వాడపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 23 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషక పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గర్భవతి నిర్ధారణ అయినప్పటి నుండి బిడ్డ పుట్టి రెండు సంవత ్సరాలు నిండేవరకు వెయ్యి రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, సంరక్షణ పట్ల గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. వైద్యాధికారి డా.వేణు కార్తికేయ మాట్లాడుతూ రెండు సంవత ్సరాల పిల్లలకు ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం పోషకాహారంతో పాటు ఇంటా బయట ఆటలను ప్రోత్సహించాలన్నారు. దీంతో శారీరక నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. పిల్లలకు చరవాణిలు, టీవిల వాడకాన్ని తగ్గించి తల్లిదండ్రులు సమయం కేటాయించి కథలు, సాంప్రదాయాలు, పుస్తకాలు చదివించడం, పలు విషయాల గురించి వారికి వివరించడం వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం గర్భిణీలకు వైద్యాధికారి రక్తపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ అమినాబి, హెల్త్‌సూపర్‌వైజర్ గిద్దయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్రకీలకం



**మహానంది, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లది కీలకపాత్ర అని మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ పాల మహేశ్వర్‌రెడ్డి జడ్పీటీసీ మహేశ్వర్‌రెడ్డిలు అన్నారు. ఐదు సంవత ్సరాలు సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా ప్రజలకు సేవ చేశారు. ఇటీవల పదవికాలం పూర్తికావడంతో గురువారం మహానంది మండల పరిధిలోని తమడపల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ కొమ్మా ప్రతాప్‌రెడ్డి, వార్డు సభ్యులకు పూలమాలలు వేసి శాలువ కప్పి మెమోంటో అందజేసి సన్మానించారు. పదవిలో ఉన్నప్పుడు వారు చేసిన అభివృద్ధి పనుల గురించి గుర్తుకుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శివయ్య, నాగేశ్వర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుంపులుగా ఉండరాదు

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః** మండల పరిధిలో ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్‌యాక్టు 30, 163, 144 సెక్షన్లు అమలులో ఉన్నందున ప్రజలు గుంపుగా, ర్యాలీగా కానీ ఏవరు ఉండరాదని సిఐ రమేష్‌బాబు తెలిపారు. అలా ఉన్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. శుక్రవారం సీపీఐ వారు ధర్నా నిర్వహిస్తామని సోషల్‌మీడియాలో ప్రకటించడం చేత ర్యాలీలు, సభలు నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేవని హెచ్చరించారు. పోలీసుల నిబంధనలు అతిక్రమించి సభలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని రైతులు, ప్రజలు, నాయకులు పోలీసులకు సహకరించాలని సిఐ రమేష్ బాబు కోరారు.

## నూతన తహశీల్దార్ బాధ్యతలు స్వీకరించిన నాగవీణ



**రుద్రవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః** రుద్రవరం మండల నూతన తహశీల్దార్‌గా నాగవీణ గురువారం బాధ్యతలు చేపట్టారు. మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న దోని అల్ ఫ్రేడ్ నంద్యాల కలెక్టరేట్‌కు బదిలీకావడంతో ఆయన స్థానంలో నాగవీణ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అమరావతి సీసీఎల్‌ఏ నుంచి ఉన్నతాధికారుల అదేశాల మేరకు రుద్రవరం మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవిన్యూ పరంగా రైతులకు, ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. పరిష్కారం కానీ సమస్యలు ఏమైనా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

## ఐపీఎల్ ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడితే కఠిన చర్యలు



**దేవనకొండ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త;** ఐపీఎల్ మ్యాచ్‌పై ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడితే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని దేవనకొండ సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐపీఎల్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడినట్లు తెలిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, బెట్టింగ్, అక్రమంగా కర్ణాటక మద్యం సరఫరా తదితర వాటికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే పోలీసులు నిఘా ఉంచామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## సాగునీటి సమస్య తలెత్తకముందే పరిష్కారం



**బేతంచెర్ల, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః** వేసవి ప్రారంభం కాకముందే తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సమస్య తన దృష్టికి వచ్చిన మరుక్షణమే అధికారులను ఆదేశించడంతో వెనువెంటనే పరిష్కరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గోర్‌మాన్‌కొండ వద్ద మోటార్ చెడిపోవడంతో నీటి సమస్య తలెత్తుతుందని గుర్తించి ఎమె ్మల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అధికారులను ఆదేశించడంతో కొత్త మోటర్‌ను బిగించి తాగునీటి సరఫరాకు ఎటువంటి అవరోధం లేకుండా పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు కృజ్ఞతలు తెలిపారు.

04 page 9_04 page 9.qxd 09-04-2026 PM 10:57 Page 1



# బనగానపల్లెలో వైఎస్ఆర్సిపి నాయకుల నిరసన ర్యాలీ

**– ఏబీఎన్ రాధాకృష్ణపై ఫిర్యాదు**

**బనగానపల్లె, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులతో కలిసి పోలీస్ స్టేషన్ వరకు కాలినడకన నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం, వైఎస్ఆర్సిపి నాయకులు మరియు మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారంటూ ఏబీఎన్ రాధాకృష్ణపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మూడు రాజధానుల ఆలోచనకు ప్రజలు మద్దతు ఇస్తుండటంతో దృష్టి మళ్లించేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి లక్షల కోట్లు ఖర్చు అవుతుందని, అది సాధ్యసాధ్యాలపై అనుమానాలు వ్యక్తం చేశారు. కూటమి నాయకుల ప్రయోజనాల కోసమే అమరావతి ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్తున్నారని ఆరోపించారు. మచిలీపట్నం-గుంటూరు-విజయవాడ ప్రాంతాల మధ్య సమతుల్యంగా అభివృద్ధి జరిగేలా రాజధాని నిర్మాణం చేపడితే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఏబీఎన్ ఛానల్‌లో ప్రసారమయ్యే "వీకెండ్ కామెంట్ బై ఆర్కే" కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఖండనీయమని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖైర్, సిద్ధం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, అత్తర్ జాయిద్ హుస్సేన్, తోట బుచ్చిరెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి, అబ్దుల్ ఫైజ్, సన్నల జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, లింగాల పెద్ద శివారెడ్డి, గాలి హనుమంత రెడ్డి, వంగల సురేష్ కుమార్ రెడ్డి, కానాల నాగేశ్వరరెడ్డి, మొదుల్ల ప్రతాపరెడ్డి, తిమ్మాపురం సురేష్ రెడ్డి, వెంకటాపురం శ్రీనివాస్ రెడ్డి, కొత్తపేట కేవీ సుబ్బారెడ్డి, గోరంట్ల వెంకటరమణ, తమ్మడపల్లె సుబ్బారెడ్డి, మధు, గోవిందిన్నె వెంకటయ్య, కే సురేష్, సత్యం రెడ్డి, పాపిరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, నీలి శ్రీనివాసులు, సురా కిషోర్, వై మనోహర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఖానిక్ కలాం, పెద్దన్న వెంకటసుబ్బయ్య, కృష్ణ, డి పాపన్న, సాంబశివారెడ్డి, నాగేంద్రుడు, సురేష్ వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయలసీమ హక్కులపై.. 12 ఏళ్లుగా మోసమే సాగుతుంది

**నంద్యాల, ఏప్రిల్ 9,ప్రభాతవార్తప్రతినిధి :**




అంద్రప్రదేవ్ రాష్ట్ర విభజన చట్టంలో రాయలసీమకు హామీ ఇచ్చిన హక్కులను గత 12ఏళ్లుగా అదికారములో ఉన్న మూడు ప్రభుత్వాలు అమలు చేయడమక పోవడము నిర్లక్ష్యము కాదు ఇది స్పష్టమైన ద్రోహంఅని రాయలసీమ సాగు నీటి సమితి అద్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గురువరాము నంద్యాల పట్టనంలోని సమితి కార్యాలయంలోజిల్లా కార్యవర్గసభ్యుల విస్తృ స్థాయి సమావేషము జరిగింది. ఈ సందర్బముగా బొజ్జా మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజితో పాటు తెలుగుగంగ గాలేరు నగరి,హంద్రీనీవా, వెలుగొండ వంటి సాగు నీటి ప్రాజెక్టుఉలు కడప ఉక్కు కర్మాగారము గుంతకల్లు రైల్వే జోన్ అనంతపురములో ఎయిమహ్స వంటి హామీలు అన్ని కేవలము ఎన్నికల నినాదాలుగనే మిగిలిపోయాయని ఒక్క అడుగు కూడా ముందుకు వేయని పాలకుల వైఖరిని అయ న తీవ్రంగా ఖండించారు.అలగనూరు రిజర్వాయరు నుంచి గోరుకల్లు రిజర్వాయరు మరమ్మత్తులు గుండ్రేవుల రిజర్వాయరు నిర్మాణము వరకు అని పాజెక్టులుప్రకటనలకే పరిమితమమైపోయాని పుష్కర కాలంగా రాయలసీమ ప్రజలను మభ్యపెట్టడమే ప్రభుత్వాల పని అయిందిన అగ్రహం వ్యక్తం చేశారు,. రాయలసీమను పూర్తిగా వనరుల దోపిడీ కేంద్రంగా మార్చిఇ నీరు అటవీ సంపద ఖనిజసంపదను ఇతరప్రాంతాలకు తరలించి ఈ ప్రాంతాన్ని నిర్వీయర్యం చేశారని అయన అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతంసోలార్ విండో పవర్ ప్రాజెక్టుల పేరుతో రైతలు భూములను స్వాదీనము చేసుకుని వ్యవసాయం మీద అదారపడిన రైతులు కూలీలు కౌలు రైతులకుఉపాది లేకుండ చేస్తూ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఇతర ప్రాంతాలకు తరలించము అత్యంత దారుణమని మండి పడ్డారు,. కోస్తా ప్రాంతలో పండిన వరి పంటకు కనీస మద్దత్తు ధరకు బాఈర స్థాయిలో కొనుగోలు చేపడుతున్న ప్రభుత్వాలు అదే సమయంలో ప్రభుత్వ సూచనల మేరకు వరికి ప్రత్యామాన్నయంగా రాయలసీమలో పండిస్తున్న చిరుదాన్యగలు పుప్పు దినుసులకు కనీస మద్దత్తు ధరకు సేకరించడములో స్పష్టమైన వివక్ష చూపుతున్నాయని అయన తీవ్రంగ మండిపడ్డారు.

# పాణ్యం మండలంలో జేసి ఆకస్మిక తనికీలు

**నంద్యాల, ఏప్రిల్ 9,ప్రభాతవార్తప్రతినిధి:**



నంద్యాల జాయింట్ కలెక్టరు కార్తిక్ పాణ్యంమండలో అకస్మిక తనికీలు నిర్వహించారు మండల కేంద్రమైన పాణ్యంలో సచివాలయంను తనికీ చేసి అక్కడ రికార్డులు చెక్ చేశారు అలాగే నెరవాడ గ్రామంలో రేషన్ షాపును తనికీ చేశారు అక్కడ బియ్యం, చెక్కర ఇతర వస్తువుల పంపిణీ గురించి వాకబు చేశారు.

# అత్యాధునిక సీసీ కెమెరాల ప్రారంభం భద్రతకు కొత్త అడుగు

**: సీఐ రాజశేఖర్ రెడ్డి**



**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదోని పట్టణంలో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో గురువారం ఆదోని టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్షక్ పెట్రోల్ పంప్ వద్ద ఏర్పాటు చేసిన 11 అత్యాధునిక సీసీ కెమెరాలను ప్రారంభించారు. సుమారు రూ. 1.65 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ నిఘా కెమెరాలు పట్టణ భద్రతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాల నియంత్రణకు మరియు శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.పట్టణంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లు, సినిమా థియేటర్లు, మొబైల్ దుకాణాలు, పెట్రోల్ బంకులు వంటి ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని ఆయన సూచించారు. ప్రతి వ్యాపార సంస్థ తమ ఆవరణలో ఆధునిక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఏదైనా దొంగతనం లేదా నేర సంఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు కీలక ఆధారాలుగా మారుతాయని, అందువల్ల ప్రజలు వీటి వినియోగాన్ని పూర్తి స్థాయిలో పెంచుకోవాలని సూచించారు. పట్టణ భద్రతలో ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామ్నాథ్, సీసీ కెమెరాలు నిర్వాహకుడు సైఫ్,పిసి అంజి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో గాయపడిన వైసీపీ కార్యకర్తను పరామర్శించిన ప్రదీప్ రెడ్డి

**: 20,000 ఆర్థిక సాయం**



**పెద్దకడబూరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త బోయ కడుబూరి బైక్ ప్రమాదంలో గాయపడ్డారు సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి గురువారం చిన్న తుంబలం గ్రామానికి వచ్చి గాయపడిన వైసీపీ కార్యకర్త కడుబూరిని పరామర్శించి వైద్య ఖర్చులకోసం 20,000 ఆర్థిక సాయం చేశారు అలాగే చెవుల భీమన్న, మధు కార్యకర్తలను పరామర్శించి వారికి 10,000 చొప్పున ప్రదీప్ రెడ్డి ఆర్థిక సాయం చేశారు ప్రమాదంలో గాయపడిన వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని మెరుగైన వైద్యం చేయించుకుని త్వరగా కోలుకోవాలని ప్రదీప్ రెడ్డి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు కేపీ ఎల్లప్ప లక్ష్మన్న బొడ్డన్న బ్రహ్మయ్య మాదేవ్ పాల్గొన్నారు

# ఆర్.యూ రిజిస్ట్రార్ కు హైకోర్టు వారెంట్విచారణకు గైర్హాజరు

**: కాంట్రాక్ట్ అధ్యాపకుల తొలగింపు వివాదం**

**కర్నూలు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**

హైకోర్టు ఆదేశాలను బేకాతర చేస్తూ విచారణకు హాజరు కాకపోవడంతో కర్నూలు రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ బి.విజయకుమార్ నాయుడు కు హైకోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. కాంట్రాక్ట్ బేసిస్ అధ్యాపకులు ముగ్గురిని తొలగించిన వివాదంలో హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఆ క్రమంలో గురువారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ లో కూడా హాజరు కాకపోవడం పై జడ్జి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారెంట్ జారీ చేశారు.. తదుపరి నెల 20వ తేదీకి వాయిదా వేశారు.. ఈ క్రమంలో వివరాల్లోకెళితే.. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ముగ్గురు టీచింగ్ ఉద్యోగులను యూనివర్సిటీ నిర్వహించిన ఇంటర్వ్యూల అటెండ్ కాలేదని నేపథ్యంతో ముగ్గురు టీచింగ్ ఉద్యోగులను తొలగించడం జరిగింది. తొలగించబడిన ముగ్గురు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించడం జరిగింది .తాము యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంటాక్ట్ ) గా విధులు నిర్వహిస్తునామాని తమకు ఆర్డర్ కూడా ఉందని ఎటువంటి ఇంటర్వ్యూలకు హాజరయ్యేది లేదని వారు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆ ఉద్యోగులను తక్షణమే విధులలోకి తీసుకోవాలని రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు హైకోర్టు ఆర్డర్ ఇవ్వడం జరిగింది.కానీ యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు ఆ ముగ్గురు ఉద్యోగులను తీసుకోకుండా కాలయాపన చేసి ఇబ్బంది పెట్టడం జరిగింది 52 రోజులు తర్వాత వారిని విడుదల్లోకి తీసుకొని హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఉద్యోగం ఇచ్చారు, కానీ 52 రోజులు జీతాన్ని మాత్రం ఆపివేశారు తమకు 52 రోజులు జీతం ను ఆపివేశారని అ ముగ్గురు ఉద్యోగులు మరల హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించినందుకుగాను హైకోర్టు రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ బోయ విజయ్ కుమార్ నాయుడుకు బెయిల్ తో కూడిన అరెస్టు వారంట్ ను మార్చి 6 తారీకు హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. హైకోర్టు రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ బోయ విజయకుమార్ నాయుడుకు బెయిల్ తో కూడిన అరెస్టు వారంట్ ను విధించడంతో రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీ లలో సంచలనానికి దారి తీసింది.అదేవిధంగా రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ బోయ విజయకుమార్ నాయుడు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థి సంఘాలు కూడా మంగళగిరిలోని ఉన్నత విద్యా మండలి కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నాలు కూడా చేయడం కూడా జరిగింది మరి రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పైన ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# సమస్యలను త్వరితగతి పరిస్కారించండి

**నంద్యాల, ఏప్రిల్ 9,ప్రభాతవార్తప్రతినిధి :**



ంప్రజల నుండి వచ్చిన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిస్కరించాలని రాష్ట్ర న్యాయ ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యనండి ఫరూక్ అదికారులకు అదేవాలు జారీ చేశారు గురువారము మంగళగిరలోని తెలుగు దేశం పార్టి కేంద్రా కార్యాలయంల గురువారము మంత్రి యన్‌యండి ఫరూక్ నేతృత్వం ప్రజాదర్బారు నిర్వహించారు. ఈసందర్భముగా కార్యక్రమంలో రాష్ట్ర నలుమూల నుండి ప్రజలు కూకట్టా మరీ వినతులు అదించారు ఈసందర్భముగా పిర్యాదులు స్వీకరించిన మంత్రి మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం అదికారములోకి వచ్చిన పిదప పార్టి కార్యాయలంలో అనునిత్యము ఒక మంత్రి నేతృత్వములో ప్రజల పిర్యాదునలు స్వీకరించి వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తున్నామని చెప్పారు. అక్కడికి వచ్చిన దరఖాస్తును సంబందిత కార్యాలయం హెడ్‌కు పోన్ చేసి పరిస్కరిస్తున్నామని చెప్పారు.

# ఇద్దరు ముద్దాయిలు.. అరెస్టు..!

**: అందరి వయస్సు 20 సంవత్సరాల లోపు వారే.**

**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



కర్నూల్ టౌన్ బిర్లా గడ్డ కు చెందిన బడేసాబ్, వినయ్, కిరణ్ కుమార్ మరియు గణేష్ నగర్ కి చెందిన రాజారెడ్డి లు స్నేహితులు. 7/8 వ తేదీ అర్ధ రాత్రి హతుడు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థి అయిన కిరణ్ కుమార్ అతని స్నేహితుడైన బడే సాబ్ కి ఫోన్ చేసి వారు తనతో పాటు కృష్ణానగర్ కి రావాలని అడుగగా బడే సాహెబ్ మరియు కిరణ్ కుమార్ ఇద్దరు కలిసి ఒక మోటార్ సైకిల్ లోను ఇతర స్నేహితులైన వినయ్ రాజారెడ్డి మరొక బైకు లోను కృష్ణా నగర్ వైపు రాగా అక్కడ కృష్ణానగర్ జంక్షన్ నందు చికెన్ కబాబ్ బండి నడుపుకునే అన్నదమ్ములైన ఇస్మాయిల్ మరియు అస్లాం ల ఇంటి వద్ద ఆగి గతంలో మద్దూరు నగర్ లోని ఒక పెళ్లిలో కలుసుకొని, నిర్దిష్టమైన కారణం లేకుండా అన్నదమ్ములైన ఇస్మాయిల్, అస్లాం కు మరియు కిరణ్ కుమార్ కి వాగ్వాదం జరిగి ఒకరినొకరు కొట్టుకునే స్థాయికి వెళ్ళగా అక్కడున్న పెద్దవాళ్లు కలుగజేసుకొని సర్ది చెప్పి పంపించడంతో ఎవరిళ్లకు వారు వెళ్లిపోయారు. అయితే అదే విషయాన్ని మనసులో పెట్టుకొని హతుడు కిరణ్ కుమార్ మరియు వారి స్నేహితులు కలిసి కృష్ణ నగర్ లో నివాసం ఉండే అస్లాం ఇంటికి వెళ్లి మాట్లాడుకోవాలి కిందికి రా అని పిలవగా అస్లాం మరియు ఇస్మాయిల్ లు కిందికి రాగా కిరణ్ కుమార్ కి అస్లాం కి మధ్యలో గతంలో పెళ్లిలో జరిగిన వాగ్వాదం పైన ఒకరు దూషించుకుంటూ ఉండగా ఇంతలో బడేసాబ్, వినయ్, రాజారెడ్డి లు వారిని విడిపించే క్రమంలో అన్నదమ్ములైన ఇస్మాయిల్, అస్లాం లు కిరణ్ కుమార్ ని చాతి మీద కడుపు మీద కొట్టడంతో కింద పడ్డ కిరణ్ కుమార్ కి తలకు గాయం అవ్వడం వల్ల లేవలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు అది గమనించని నిందితులు అస్లాం, ఇస్మాయిల్ లు కాళ్లతో కిరణ్ కుమార్ యొక్క ఛాతి మీద తన్నడం జరిగింది. దెబ్బలు తిన్న కిరణ్ కుమార్ వాంతులు చేసుకోవడంతో కిరణ్ కుమార్ యొక్క స్నేహితులు బడే సాబ్ వినయ్ రాజారెడ్డి లో నిందితులను పక్కకు తోసి కిరణ్ కుమార్ ని హాస్పిటల్ కి తీసుకెళ్లే క్రమంలో నిందితుల్లో ఒకరైన ఇస్మాయిల్ పక్కనే ఉన్న చిన్న రాయితో బడే సాబును కూడా కొట్టడంతో తలకు గాయం అయింది. వెంటనే కిరణ్ కుమార్ ని అతని స్నేహితులు కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కి చికిత్స కోసం తరలించగా పరీక్షించిన డాక్టర్లు అతను అప్పటికే చనిపోయినాడు అని నిర్ధారించడం జరిగింది. సదరు విషయాన్ని హతుడి స్నేహితుల ద్వారా తెలుసుకున్న అతడి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు 4వ టౌన్ పోలీస్ స్టేషన్, కర్నూలు నందు కేసు నమోదు పరిచి, కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారి ఆదేశాల మేరకు, కర్నూల్ డి.ఎస్.పి బాబు ప్రసాద్ వారి సూచనల మేరకు సీఐ విక్రమ సింహ, ఎస్సై గోపినాథ్, ఎస్సై చంద్ర శేఖర్ రెడ్డి, ఏఎస్ఐ ముని రామయ్య, పిసి లు సుబ్బారాయుడు, మురళీధర్, ప్రత్యేక బృందంగా ఏర్పడి ధర్యాప్తు లో భాగంగా ఈ రోజున కేసులో నిందితులుగా ఉన్నటువంటి అన్నదమ్ములు ఇస్మాయిల్ మరియు అస్లాం లను కృష్ణానగర్ లో అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.

# ఘనంగా పోషణ్ పక్వాడా కార్యక్రమాలు ప్రారంభం




**– తల్లి, బిడ్డ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి**

**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎమ్మిగనూరు మండలములో పోషణ్ పక్వాడా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు ఏప్రిల్ 9 నుండి 23 వరకు 15 రోజులపాటు నిర్వహించబడనున్నాయి.ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టుతూ ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి సుమారు 80 శాతం పూర్తవుతుందని తెలిపారు. అందువల్ల ఈ దశలో సరైన పోషణ, సంరక్షణ అత్యంత ముఖ్యమని సూచించారు.పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలంటే జంక్ ఫుడ్‌కు పూర్తిగా దూరంగా ఉంచాలని తెలిపారు. అలాగే మొబైల్స్, టీవీల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పల్లీలు, పప్పులు, శనగలు, గుగ్గిళ్లు, తాజా పండ్లు, ఇంట్లో తయారైన పోషకాహారం వంటి పదార్థాలను పిల్లలకు అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగవుతుందని పేర్కొన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి తల్లి మాత్రమే కాకుండా తండ్రి పాత్ర కూడా ముఖ్యమని ఈ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. కుటుంబంలో పురుషుల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. పోషణ్ పక్వాడా కార్యక్రమాల సందర్భంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు.

# వైసీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తా..

**కర్నూలు, అర్బన్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కర్నూలు నగరపాలక సంస్థ మాజీ మేయర్ బీవై రామయ్యను నియమించారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుండి అధికారిక ప్రకటన విడుదలైంది. ఈ సందర్భంగా బీవై రామయ్య మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని, వైసీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. ఈ నియామకంతో జిల్లాలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ సినిమా చూసి ప్రజలు తీర్పు ఇచ్చారు

**– ఇక ఆసక్తి లేదు**

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



వచ్చే సంవత్సరం చివరి నుంచి నారా చంద్రబాబు నాయుడు రోజూ సినిమా చూపిస్తామని చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన టీడీపీ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ "సినిమా" చూడటం ఇప్పుడేమీ కొత్త విషయం కాదన్నారు. 2011 నుంచే ప్రజలు ఈ సినిమా చూస్తూ వస్తున్నారని తెలిపారు. జగన్ గారి ఎన్నికల నిర్వహణ బృందం దర్శకత్వంలో 2019 వరకు తొలి భాగం, 2019 నుంచి 2024 వరకు రెండో భాగం సినిమా చూసిన తరువాతే ప్రజలు 11 స్థానాలతో తమ తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ఇకపై వైసీపీ సినిమా చూడాలనే ఆసక్తి ప్రజల్లో లేదని, భారీ ఖర్చు తప్ప ఫలితం ఉండదని వహీద్ హుస్సేన్ అన్నారు.

# ఎబిఎన్, ఆంధ్రజ్యోతి రాదాకృష్ణపై కేసు నమోదు చేయాలి



**పత్తికొండ,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:**

మహిళలను, వైసిపి నాయకులను కించపరుస్తూ అసభ్య పదజాలతో దూషిస్తూ ప్రసారం చేసిన ఎబిఎన్, ఆంధ్రజ్యోతి యజమానిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ డిమాండ్ చేశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్ళి స్తానిక పోలీసు స్టేషన్‌లో సి.ఐ.కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆబమె మాట్లాడుతు మీడియా సంస్థలు సమాజానికి మార్గదర్శకంగా ఉండాల్సిన భాధ్యత ఉన్నప్పటికి ఇలాంటి అసభ్యకర ప్రాసారాలు చేయడం తగదని, ఇలాంటి వ్యాఖ్యాలతో మహిళల మనోబావాలను దెబ్బతీస్తాయని, వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్లు, జిల్లా ఉపాధ్యాక్షుడు, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పీటీసిలు,,వివిధ మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బాటసార్ల దాహార్తి తీర్చడానికి చలివేంద్రము ఏర్పాటు

**నంద్యాల, ఏప్రిల్ 9,ప్రభాతవార్తప్రతినిధి :**



పూర్వము నుండి నాడు బాటసార్ల దాహార్తి తీర్చడానికి నాటి దాతలు చలివేంద్రాలను ఏర్పాటు చేసేవారని వారి పద్దతులలనే నేటికి అవల వంబిస్తు బాటసార్ల దాహర్థి తీర్చడానికి వేసవిలో చలి వేంద్రాలు ఏర్నాట్లు చేస్తున్నామని నంద్యాల తెలుగు దేశం పార్టి ప్రదానకార్యదర్శి యన్‌యండిఫిరోజ్ అన్నారు. గురువారము నంద్యాల మండలంలోని పాండురంగాపురము గ్రామ మజరా గ్రామమైన బాపూజీ నగరులో చల్లని మంచినీటితో చలివేంద్రము ఏర్పాటు చేయగా దానిని యన్‌యండిఫిరోజ్ లాంచనంగా ప్రారంబించి బాటసార్లకు నీటిని అందించారు. ఈసందర్భముగా మాట్లాడుతూ అదినుండి వస్తున్న పద్ధతి ప్రకారము వేసివిలో బాటసార్ల దాహర్తిని తీర్చడానికి ఈ చలివేంద్రముల ఏర్పాటు చేయడము జరిగిందని చెప్పారు. వేసవిలో పట్టెడు అన్నము పెట్టడము కంటే గ్లాసు మంచినీరు ఇవ్వడము చాలా పుణ్యమని చెప్పారు.

# ఉల్లికి ధరలు లేక.. రైతుల ఆందోళన



**కొత్తపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

రైతులు పండించిన ఉల్లికి గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర అందోళన చెందుతున్నారు. క్వింటాలు ఉల్లికి కేవలం రూ.300 నుంచి రూ.700 మాత్రమే ధర పలుకుతుంది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఖరీఫ్‌లో ప్రకృతి సహకరించక ఉల్లిపంటను దునే న్నశారు. కనీసం రబీలోనైనా ఉల్లిపంటకు మంచి డిమాండ్ వస్తుందని ఆశతో మండలంలో మొత్తం 173 ఎకరాలు ఉల్లిసాగుచేస్తే అందులో ఎదురుపాడు గ్రామంలోనే 80 ఎకరాలు ఉల్లిసాగుచేశారు. ఉల్లిసాగుచేయడానికి నాటుకూలీలు, విత్తనాలు, ఎరువులు, పిచికారి మందుల ధరలు గతంలో కన్నా రెండింతలు ఎక్కువగా పెరిగాయి. ఉల్లిపెట్టుబడి గతంలో కంటే వ్యయం రెండింతలు పెరిగి రూ.65 వేల నుండి రూ.75 వేలు పెట్టుబడి పెట్టినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటకోతకు రూ.20 వేలు ఖర్చు వస్తుందని దాంతో పంటకాలం పూర్తి అయినా కొంతమంది రైతులు కోతకోయడానికి ముందుకు రావడం లేదు. ఎకరాకు రూ.80 నుంచి 100 క్వింటాలు వరకు దిగుబడి వస్తుందని గిట్టుబాటు ధరలు లేక రైతులకు నష్టం తప్పడం లేదు. దీంతో ఉల్లి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కొంతమంది రైతులు ధర పెరుగుతుందేమోనని ఆశగా ఎదురుచుస్తున్నారు.